క్లుప్తంగా

అలరించిన నాట్య ప్రదర్శన



విద్యార్థినుల నృత్య ప్రదర్శన

గార: మండలంలోని కె.మత్స్యలేశంలోని బుద్ధా పాఠశాలలో గురువారం విద్యార్థులు చేసిన నాట్యప్రదర్శన అందరినీ అలరించింది. ముందస్తు నాగులచవితి వేడుకలను భక్తితో నిర్వహించారు. ఉత్సవాలను సర్పంచ్ బి.లలిత ప్రారంభించారు. పుట్ట నమూనా, నాగుల చవితి విశిష్టతలను ఉపాధ్యాయులు తెలియజేశారు. పాఠశాల చైర్మన్ బి.ఎర్రన్న తదితరులున్నారు.

బార్ అసోసియేషన్‌కు బెంచీలు వితరణ



వితరణ చేసిన బెంచీల వద్ద అసోసియేషన్ ప్రతినిధులు

శ్రీకాకుళం పాతబస్టాండ్: జిల్లా బార్ అసోసియేషన్ ఆవరణలో న్యాయవాదుల అవసరాల నిమిత్తం సీనియర్ న్యాయవాది, రిటైర్డ్ లెక్చరర్, వాకర్స్ ఇంటర్నేషనల్ మాజీ గవర్నర్ గేదెల ఇందిరాప్రసాద్ గురువారం రెండు సిమెంట్ బెంచీలు వితరణ చేశారు. బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎన్ని సూర్యారావు ఆధ్వర్యంలో వీటిని అందజేశారు. కార్యక్రమంలో న్యాయవాదులు కూన అన్నంనాయుడు, వాన కృష్ణచంద్, బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పొన్నాడ రాము, ఎన్ని రమేష్, కస్పా ప్రతాప్ చంద్, కొత్తకోట శ్రీనివాసరావు, కంచరాన నాగభూషణరావు ఉన్నారు.

అంబేడ్కర్ జాతర విజయవంతం చేయాలి



ర్యాలీ నిర్వ హిస్తున్న సభ్యులు

ఎచ్చెర్ల క్యాంపస్: ఎచ్చెర్లలో ఈ నెల 19వ తేదీన నిర్వహించనున్న అంబేడ్కర్ జాతర విజయవంతం చేయాలని ఎచ్చెర్ల మండల కాంప్లెక్స్ ఆవరణలో కమిటీ సభ్యులు గురువారం ర్యాలీ నిర్వహించి, కరపత్రాలు అందజేశారు. అంబేడ్కర్ ఆశయ సాధన లక్ష్యంగా ఈ జాతర నిర్వహిస్తున్నట్లు జాతర కమిటీ కన్వీనర్ టొంపల రమణ అన్నారు. అంబేడ్కర్ వర్సిటీలో అంబేడ్కర్ చైర్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. జాతర కమిటీ ప్రతినిధులు దుర్గాసి గణేష్, రాకోటి రాంబాబు పాల్గొన్నారు.

డిపాజిట్లపై 8 శాతం వడ్డీ



నూతన భవనంలో పూజలు నిర్వహిస్తున్న ఏపీజీవీబీ సిబ్బంది

ఎచ్చెర్ల: ఏపీజీవీబీలో డిపాజిట్లపై అత్యధికంగా 8 శాతం వడ్డీ ఇస్తున్నామని రీజనల్ మేనేజర్ అనంత్ గురువారం తెలిపారు. లావేరులోని ఏపీజీవీ బ్రాంచ్‌ను ప్రభుత్వ జూనియర్ కళాశాల ముందుకు మార్చారు. ఈ సందర్భంగా రీజనల్ మేనేజర్ మాట్లాడుతూ 40 ఏళ్ల క్రితం ఈ బ్రాంచ్ ఏర్పాటు చేశామన్నారు. కస్టమర్లకు సర్వీస్‌ను పెంచేందుకు పెద్ద భవనంలోకి మార్చడం జరిగిందన్నారు. అన్ని రకాల లోన్లు ఇవ్వడం జరుగుతుందన్నారు. అడ్వాన్స్ మేనేజర్ శ్రీహరి, ప్రవీణ్, నరేంద్ర, బ్రాంచ్ మేనేజర్ సుబ్రహ్మణ్యశర్మ, లక్ష్మణ్, తరుణ్, కల్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

రాయితీ విత్తనాల పంపిణీ



రైతులకు విత్తనాలను పంపిణీ చేస్తున్న దృశ్యం

జి.సిగడాం: మండలంలోని పాలఖండ్యాం రైతు భరోసా కేంద్రం వద్ద గురువారం రైతులకు రాయితీపై పెసలు, రాగులు, మినుము విత్తనాలను పంపిణీ చేశారు. మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ మక్క వెంకటిసాయి, మండల పరిషత్ ప్రత్యేకాహ్వానితుడు మీసాల వెంకటరమణ, జెడ్పీటీసీ సభ్యుడు కాయల రమణ, ఉప సర్పంచ్ ఇజ్జి గోవిందరావు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

సీఎం జగన్‌తోనే అభివృద్ధి



రణస్థలం: పార్టీ జెండా ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్

- ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్

రణస్థలం: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలనలోనే ప్రజలకు నమ్మకమైన భవిష్యత్ ఉందని ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ అన్నారు. మండలంలోని పైడిభీమవరం1, 2 గ్రామ సచివాలయం పరిధిలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో భాగంగా వైఎస్సార్‌సీపీ జెండాను గురువారం ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిత్యం ప్రజల్లో ఉండేది వైఎస్సార్‌సీపీ అయితే ఎన్నికల ముందు ప్రలోభాలతో తిరిగేది టీడీపీ అని విమర్శించారు. గత టీడీపీ ప్రభుత్వంలో నీరు–చెట్టు పేరుతో ఆ పార్టీ నాయకులు ప్రజాధనాన్ని లూటీ చేశారన్నారు. జగనన్న ప్రభుత్వంలో ప్రజల వద్దకే సంక్షేమ పథకాలు అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎచ్చెర్ల మార్కెట్ కమిటీ చైర్మన్ లంకలపల్లి వెంకటరత్నం ప్రసాద్, జెడ్పీటీసీ సభ్యుడు టొంపల సీతారాం, జేసీఎస్ ఇంచార్జి చిల్ల వెంకటరెడ్డి ఎంపీటీసీలు ఆకల శ్రీనివాసరావు, మునకాల దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.



జి.సిగడాం: పాలఖండ్యాంలో సంక్షేమ పథకాల డిస్‌ప్లే బోర్డును ప్రదర్శిస్తున్న నాయకులు

పాలఖండ్యాంలో..

జి.సిగడాం: మండలంలోని పాలఖండ్యాం గ్రామ సచివాలయంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని మండల పరిషత్ ప్రత్యేకాహ్వానితుడు మీసాల వెంకటరమణ, జెడ్పీటీసీ సభ్యుడు కాయల రమణ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధిని వివరించారు. ఈ కార్యక్రమంలో జేసీఎస్ కన్వీనర్ డోల వెంకటరమణ, మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ మక్క వెంకటిసాయి, పీఏసీఎస్ చైర్మన్ ఎర్నేన ప్రకాశరావు, వైస్ ఎంపీపీలు తోలేటి వెంకటరావు, మీసాల రాంబాబు, పార్టీ నాయకులు ఇజ్జి గోవిందరావు, రాయపురెడ్డి సూర్యనారాయణ, పెద్ది భాస్కరరావు, పెద్ది సత్యం, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు పాటలు, చిత్రలేఖన పోటీలు



ఎచ్చెర్ల క్యాంపస్: ఎచ్చెర్లలో ఉద్యమకారులకు నివాళులర్పిస్తున్న దృశ్యం

శ్రీకాకుళం అర్బన్: శ్రీకాకుళంలోని జిల్లా కేంద్ర గ్రంథాలయంలో 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా గురువారం పాఠశాల విద్యార్థులకు పాటలు, చిత్రలేఖనం పోటీలను నిర్వహించారు. న్యాయ నిర్ణేతలుగా మ్యూజిక్ ఉపాధ్యాయుడు చోడవరపు ఈశ్వరరావు, ఎన్టీఆర్ మున్సిపల్ హైస్కూల్ ఉపాధ్యాయురాలు లక్ష్మి, బాలికోన్నత పాఠశాల ఉపాధ్యాయురాలు ఎం.పద్మావతి వ్యవహరించారు. తొలుత గ్రంథాలయ ఉద్యమకారుడు అయ్యంకి వెంకట రమణయ్య చిత్రపటానికి జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి బి.కుమార్‌రాజు పూలమాల వేసి నివాళులర్పించారు. పోటీల్లో ఎంజేపీఏపీ బాలికల పాఠశాల, ఎన్టీఆర్ మున్సిపల్ హైస్కూల్, ప్రభుత్వ బాలుర పాఠశాల, సెయింట్ పాల్స్ పాఠశాల విద్యార్థులు తలపడ్డారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి బుర్రి కుమార్‌రాజు, డిప్యూటీ లైబ్రేరియన్ వి.వి.జి.ఎస్. శంకరరావు, అసిస్టెంట్ లైబ్రేరియన్ ఎస్.వి.రమణమూర్తి పాల్గొన్నారు.



శ్రీకాకుళం అర్బన్: జిల్లా కేంద్ర గ్రంథాలయంలో పాట పాడుతున్న విద్యార్థిని



శ్రీకాకుళం అర్బన్: బలగలో గ్రంథాలయ ఉద్యమకారుల చిత్రపటానికి నివాళులర్పిస్తున్న దృశ్యం

బలగలో..

బలగలోని గ్రంథాలయంలో జరిగిన కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి పి.ఉగ్రసేన మాట్లాడారు. గ్రంథాలయోద్యమ పాత్రను వివరించారు. ప్రముఖులు ఎస్.ఆర్.రంగనాథన్, అయ్యంకి వెంకట రమణయ్య, గాడిచర్ల హరిసర్వోత్తమరావుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. గ్రంథాలయ సహాయకురాలు కె.అనిత పాల్గొన్నారు.

జి.సిగడాం: విద్యార్థుల్లో పోటీతత్వంతోనే మెరుగైన ఫలితాలను సాధించగలరని స్థానిక శాఖా గ్రంథాలయం అధికారి సీహెచ్ వెంకటేష్ అన్నారు. స్థానిక శాఖాగ్రంథాలయం ఆవరణలో విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలు గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి గ్రంథాలయాన్ని దేవాలయంగా భావించాలని సూచించారు. వారం రోజులపాటు నిర్వహించిన ఈ వారోత్సవాలు విద్యార్థులు వినియోగించుకోవాలని కోరారు. కేజీబీవీ, మోడల్ పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

ఎచ్చెర్ల క్యాంపస్: ఎచ్చెర్ల, ధర్మవరం గ్రంథాలయాల్లో జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు కొనసాగుతున్నాయి. వారోత్సవాల్లో భాగంగా గురువారం ఎచ్చెర్లలో గ్రంథాలయ ఉద్యమకారులకు నివాళులర్పించారు. ధర్మవరంలో పుస్తక ప్రదర్శన, విశ్రాంత గ్రంథాలయ అధికారులను సత్కరించారు.



జి.సిగడాం: చిత్రలేఖనం పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు



ఎచ్చెర్ల క్యాంపస్: ధర్మవరంలో పుస్తక ప్రదర్శన

భక్తులకు అన్నవితరణ

శ్రీకాకుళం కల్చరల్: అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో శ్రీకాకుళం నగరంలోని స్టేట్ బ్యాంక్ మెయిన్ బ్రాంచ్ పక్కన అయ్యప్పస్వాములకు అన్నవితరణ జరిగింది. ఈ సందర్భంగా సమితి ప్రతినిధులు మాట్లాడుతూ.. 2017 సంవత్సరం నుంచి ఏటా అన్నదానం చేస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో సమితి ప్రతినిధులు గుమ్మా నగేష్, పొన్నాడ రుషి స్వామి, వురిటి శ్రీనివాసరావు, కొండ స్వామి పాపారావు తదితరులు పాల్గొన్నారు.



అన్నప్రసాదం స్వీకరిస్తున్న స్వాములు

రాష్ట్ర స్థాయి హ్యాండ్‌బాల్ పోటీల్లో ప్రతిభ



పొందూరు: విద్యార్థులను అభినందిస్తున్న హెచ్‌ఎం, పీడీ

పొందూరు: ఈ నెల 10 నుంచి 12వ తేదీ వరకు విజయవాడలో జరిగిన రాష్ట్ర స్థాయి హ్యాండ్ బాల్ పోటీల్లో మండలంలోని పిల్లలవలస గ్రామానికి చెందిన ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. అండర్–14 విభాగంలో గురుగుబెల్లి చైతన్య (8వ తరగతి), గురుగుబెల్లి సోమశేఖర్ (8వ తరగతి) తృతీయ స్థానంలో నిలిచారు. వీరిని హెచ్‌ఎం సుగ్గు కాసులబాబు, పీడీ గురుగుబెల్లి రాజశేఖర్, ఉపాధ్యాయులు అభినందించారు.



పాతపట్నం: పూజితను అభినందిస్తున్న ప్రిన్సిపాల్ రత్నకుమారి

సాఫ్ట్‌టెన్నిస్‌లో సత్తా..

పాతపట్నం: ఇటీవల పిఠాపురంలో జరిగిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా, అండర్–19 రాష్ట్ర స్థాయి పోటీల్లో పాతపట్నం మోడల్ జూనియర్ కళాశాలలో ఇంటర్ ద్వితీయ చదువుతున్న విద్యార్థిని మైలపల్లి పూజిత ప్రతిభ చూపిందని ప్రిన్సిపాల్ కె.వి.రత్నకుమారి తెలిపారు. పాతపట్నం మోడల్ ప్రభుత్వ పాఠశాలలో పూజితను ప్రిన్సిపాల్, అధ్యాపకులు గురువారం అభినందించారు. వైస్ ప్రిన్సిపాల్ టి.ప్రసాదరావు, పీడీ బి.లోకేశ్వరరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

'బాలల హక్కుల సదస్సు'కు ప్రత్యేక అతిథిగా అమ్మోజీ



రణస్థలం: అంతర్జాతీయ బాలల హక్కుల వారోత్సవాల సందర్భంగా ఈ నెల 17న నిర్వహించనున్న ఆన్‌లైన్ సదస్సుకు శ్రీకాకుళం నుంచి ప్రత్యేక అతిథిగా రచయిత్రి, మహిళా సంరక్షణ కార్యదర్శి బమ్మిడి అమ్మోజీ హాజరుకానున్నారు. ఈ మేరకు వెబినార్ నిర్వాహకులు నల్లాని రాజేశ్వరి ఫౌండేషన్ ప్రతినిధులు ఆహ్వానపత్రం పంపారు. అమ్మోజి రణస్థలం మండలంలోని కోష్ట గ్రామ సచివాలయంలో విధులు నిర్వర్తిస్తున్నారు. అమ్మోజీ కవయిత్రి, రచయిత్రి, ఫ్రీలాన్స్ జర్నలిస్టుగా మంచి గుర్తింపు పొందారు. 'బాలల హక్కులు – చట్టాలు – సామాజిక బాధ్యతపై అమ్మోజీ ప్రసంగించనున్నారు. అమ్మోజీకి పలువురు అభినందనలు తెలిపారు.

సింగపూర్ జర్నల్‌లో.. పరిశోధన పత్రం ప్రచురితం



తాతా కొండలరావు

ఎచ్చెర్ల క్యాంపస్: విశ్రాంత డిగ్రీ కళాశాల కెమిస్ట్రీ అధ్యాపకులు, చిలకపాలెంలోని శివానీ ఇంజినీరింగ్ కళాశాల ప్రొఫెసర్ తాతా కొండలరావు పరిశోధన పత్రం సింగపూర్ జర్నల్ స్ప్రింగర్ నేచర్‌లో రీసెంట్ అడ్వాన్స్‌డ్ ఇన్ నానో మెటీరియల్స్ ప్రచురితమైంది. ఈ మేరకు ఆయన గురువారం వివరాలు వెల్లడించారు. గత కొన్నేళ్ల నుంచి నానో టైటానియా సిల్వర్ ఫిరైట్ కాంపోజిట్‌పై పరిశోధనలు చేస్తున్నారు. పలు అంతర్జాతీయ విశ్వవిద్యాలయాల్లో జరిగిన పరిశోధన పత్రాల ప్రజెంటేషన్‌లో పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో హరే రామ సంకీర్తన

ఎచ్చెర్ల క్యాంపస్: పొన్నాడ గ్రామంలో 49 రోజులపాటు హరే రామసంకీర్తన కార్యక్రమం నిర్వహిస్తున్నారు. హరేరామ భక్త బృందం ఈ కార్యక్రమానికి గురువారం శ్రీకారం చుట్టింది. వచ్చే ఏడాది జనవరి 4వ తేదీ వరకు ఈ కార్యక్రమం కొనసాగనుంది. ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. పాల్గొనే భక్తులు ఫోన్ నంబర్ 7702176451, 8297686825లను సంప్రదించాలన్నారు.

జాబ్ మేళాలో 61 మంది ఎంపిక

ఎచ్చెర్ల క్యాంపస్: చిలకపాలెంలోని శ్రీశివానీ కాలేజ్ ఆఫ్ ఫార్మసీలో గురువారం ఎస్ఎస్ఎస్ఎస్‌డీసీ సర్టిఫైడ్ సభ్యుల ఆధ్వర్యంలో జాబ్‌మేళా నిర్వహించారు. ఈ మేళాలో పలు ఫార్మసీ కంపెనీలు పాల్గొన్నాయి. 1001 మంది హాజరు కాగా.. 59 మంది ఎంపికయ్యారు. ఎంపికైన వారికి 45 నుంచి 60 రోజుల వరకు విశాఖపట్నంలోని స్కిల్ డెవలప్‌మెంట్ ఇనిస్టిట్యూట్‌లో పారిశ్రామిక నైపుణ్య శిక్షణ ఇవ్వనున్నారు. అనంతరం ఎంపికై న పరిశ్రమల్లో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తారు. ఈ జాబ్ మేళా ఎల్ఎస్ఎస్ఎస్‌డీసీ సర్టిఫైడ్ ప్రతినిధులు జగదీశ్వరరావు, శ్రీనివాసరావు, ప్రిన్సిపాల్ డాక్టర్ రాజ్‌కిరణ్, ప్లేస్‌మెంట్ అధికారి వెంకటేష్ పాల్గొన్నారు.


సీసీ కాలువల నిర్మాణం



సీసీ కాలువలు ప్రారంభిస్తున్న అరబిందో ప్రతినిధులు

రణస్థలం: మండలంలోని నారువ గ్రామానికి ఏపీటోరియా (అరబిందో) ఫార్మా ఫౌండేషన్ సామాజిక కార్పొరేట్ బాధ్యతలో భాగంగా రూ. 25 లక్షలతో వేసిన సీసీ కాలువలను శ్రేయస్ కెమికల్ లిమిటెడ్ జనరల్ మేనేజర్ పి.గోపాల క్రిష్ణారెడ్డి, ఏపీటోరియా హెచ్‌ఆర్ జనరల్ మేనేజర్ కె.కమలాకర్‌రెడ్డి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల అవసరాల మేరకు సిమెంట్ కాలువలు కట్టడం జరిగిందన్నారు.

అవినీతి రహిత పాలన అందిస్తున్నాం



గార: సంక్షేమ బోర్డును ఆవిష్కరిస్తున్న రామ్‌మనోహర్ నాయుడు

గార: నాలుగన్నరేళ్లుగా అవినీతి రహిత పాలన అందిస్తున్నామని వైఎస్సార్‌సీపీ యువనేత ధర్మాన రామ్‌మనోహర్‌నాయుడు అన్నారు. గురువారం నిజామాబాద్ సచివాలయంలో ఎంపీపీ గొండు రఘురామ్ అధ్యక్షతన ' వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలను పారదర్శకంగా అందించడంలో ప్రభుత్వం విజయవంతమైందన్నారు. కుల, మత, ప్రాంతీయ భేదం లేకుండా అర్హులందరికీ అందించాలన్నదే ప్రభుత్వం ఉద్దేశమన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఇటువంటి ప్రభుత్వం ఏర్పడలేదన్నారు. గత ప్రభుత్వానికి, ఇప్పటి సర్కార్‌కు తేడా గమనించాలన్నారు. కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ గొండు కృష్ణమూర్తి, సర్పంచ్ గంగు రామారావు, మండల పార్టీ కన్వీనర్ పీస గోపి, రాష్ట్ర నాటక అకాడమీ డైరెక్టర్ ముంజేటి కృష్ణమూర్తి, ఎంపీడీవో సంజీవ రమణయ్య, ఈవోపీఆర్‌డీ పి.శ్రీనివాసరావు, ఎంపీటీసీ సభ్యురాలు అంబటి ప్రమీల, కొయ్యాన నాగభూషణం, అందవరపు బాలకృష్ణ, శిమ్మ ధర్మరాజు, పొదిలాపు శ్రీరాములు, గుజ్జల అప్పలరాజు పాల్గొన్నారు.

సంక్షేమం, అభివృద్ధి దిశగా అడుగులు

శ్రీకాకుళం రూరల్: సంక్షేమం, అభివృద్ధి దిశగా రాష్ట్ర ప్రభుత్వం అడుగులు వేస్తోందని ఎంపీపీ అంబటి నిర్మల అన్నారు. లంకాం గ్రామంలో రాష్ట్రానికి జగన్ ఎందుకు కావాలనే కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. రాష్ట్రానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎంత అవసరమో, శ్రీకాకుళం నియోజకవర్గానికి ధర్మాన ప్రసాదరావు కూడా అంతే అవసరమన్నారు. 2024లో జరగనున్న ఎన్నికల్లో సీఎం జగన్‌కు అండగా నిలవాలన్నారు. జెడ్పీటీసీ సభ్యురాలు రుప్ప దివ్య, మండల పార్టీ నాయకుడు చిట్టి జనార్దనరావు, స్థానిక సర్పంచ్ చిట్టి లలిత, నాయకులు చిట్టి రవికుమార్, బగ్గు అప్పారావు, నక్క శంకర్, బగాది మనోజ్, జె.విశ్వనాథం, ఈవోపీఆర్‌డీ ప్రకాశరావు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.



శ్రీకాకుళం రూరల్: సంక్షేమ బోర్డును ఆవిష్కరిస్తున్న నాయకులు

మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి



మాట్లాడుతున్న సీఐ నాగేశ్వరరావు

గార: యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని సెబ్ సీఐ టి.నాగేశ్వరరావు అన్నారు. కళింగపట్నం కోకా వారి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు మత్తు పదార్థాలు–అనర్థాలపై గురువారం అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సరదాల కోసం మత్తు పదార్థాలు వాడటం వల్ల అనారోగ్యంతో పాటు జీవితంలో చాలా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తోందన్నారు. చట్టపరమైన చర్యలు కూడా ఉంటాయన్నారు. మంచి లక్ష్యాలను ఏర్పరచుకోవడం ద్వారా జీవితంలో ఉన్నత స్థానాలకు ఎదగాలన్నారు. సమావేశంలో సెబ్ ఎస్ఐ ఎం.మోహనరావు, కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

బస్సు యాత్ర విజయవంతం చేయాలి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్

రణస్థలం: ఈ నెల 27న ఎచ్చెర్ల మండలంలోని చిలకపాలెంలో జరగనున్న సామాజిక సాధికార బస్సు యాత్రను జయప్రదం చేయాలని ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. మండలంలోని కొచ్చెర్ల, అల్లివలస, కోటపాలెం, కొవ్వాడ, పాతర్లపల్లి, దేరసాం, కోష్ట, బంటుపల్లి, వల్లభరావుపేట, పిషిణి, పైడిభీమవరం 1, 2, నారువ, మరువాడ, చిల్లపేటరాజాం గ్రామ సచివాలయ పరిధిలోని వైఎస్సార్‌సీపీ శ్రేణులతో గురువారం సమావేశం నిర్వహించారు.

అన్ని వర్గాలకు సముచిత పదవులు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ సామాజిక సాధికార బస్సు యాత్ర ద్వారా ప్రజలకు జరిగిన మేలు తెలియజేస్తామన్నారు. జెడ్పీటీసీ సభ్యుడు టొంపల సీతారాం, జేసీఎస్ ఇన్‌చార్జి చిల్ల వెంకటరెడ్డి, ఏఎంసీ చైర్మన్ వెంకటరత్నం ప్రసాద్, వైస్ చైర్మన్ బస్వ దురుగుబాబు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు నాయకులు పాల్గొన్నారు.

అయ్యప్పస్వామికి పూజలు

శ్రీకాకుళం కల్చరల్: నగరంలోని కలెక్టరేట్ దరి అయ్యప్పస్వామి ఆలయంలో గురువారం ప్రత్యేక పూజలు జరిగాయి. మధ్యాహ్నం భక్తులకు అన్నదానం చేశారు. సాయంత్రం పడిపూజ, భజన కార్యక్రమం జరిగింది. ఆలయ ధర్మకర్త లోకనాథం , నందికేశ్వరరావు పాల్గొన్నారు.

క్రీడాకారులకు అభినందన

పాతపట్నం: మండలంలోని పెద్దలోడిగి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థినులు వి.త్రివేణి, పి.లావణ్య జాతీయ క్రీడలకు ఎంపికయ్యారు. వీరిని వ్యాపారవేత్త సిరిపురం తేజేశ్వరరావు గురువారం అభినందించారు. సాఫ్ట్ టెన్నిస్‌లో త్రివేణి, రగ్బీలో లావణ్య ఎంపికయ్యారు. జాతీయ క్రీడల్లో రాణించాలని ఆకాంక్షించారు. సరాలి సర్పంచ్ పడాల షణ్ముఖరావు, పైల భాస్కరరావు, సలాన లోకేశ్వరరావు, రాజారావు, శంకరరావు, నాగరత్నం తదితరులు పాల్గొన్నారు.



క్రీడాకారులను అభినందిస్తున్న తేజేశ్వరరావు, తదితరులు